ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in

Published from Hyderabad

సంపుటి:22 సంచిక:24 గురువారం, 10 - 9 -2026 ఎడిటర్: పి.వెంకటరమణ పేజీలు : 8 వెల రూ.5/-



## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను సహించం

- షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కల్లూరు బిఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు
- ఎమ్మెల్యే శంకరయ్యను అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




కల్లూరు (సెప్టెంబర్ 9) సామాజిక తెలంగాణ

మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరావు పై షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. కేసీఆర్ చనిపోతే రాష్ట్రం బాగుపడుతుందంటూ ఎమ్మెల్యే శంకరయ్య వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, కల్లూరు మండల బిఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు బారీ ర్యాలీగా కల్లూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకొని షాద్నగర్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని, ప్రజాప్రతినిధి స్థాయిలో ఉన్న వ్యక్తి హుందాతనాన్ని కాపాడుకోవాలని వారు హితవు పలికారు. ఎమ్మెల్యేను తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.కేసీఆర్‌కు ఏదైనా హాని జరిగితే చూస్తూ ఊరుకోబోమని, ఆయనపై దాడికి పాల్పడే వారిని బయటకు లాగుతామని బిఆర్ఎస్ పార్టీ

## ఘనంగా కాళోజీ జయంతి వేడులు

- సబ్ కలెక్టర్




కల్లూరు (సెప్టెంబర్ 9), సామాజిక తెలంగాణ.

కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాకవి, ప్రముఖ సాహితీవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా

### సింగరేణి పరిరక్షణకు

## ఐక్యంగా పోరాడాలి

- 12వ వేతన ఒప్పంద జేబీసీసీని కమిటీవెంటనే ఏర్పాటు చేయాలిలి
- బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లాల శ్రీనివాస్




సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులు, వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమాన్ని కాపాడేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కల్లాల శ్రీనివాస్ అన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గోదావరిఖనిలో నిర్వహించిన సింగరేణి పరిరక్షణ--12వ వేతన ఒప్పంద సాధన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సింగరేణి సహా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల వేతన సవరణకు సంబంధించి 12వ

### ముఖ్యమంత్రిని

## కలిసిన ఎమ్మెల్యే..



ఆర్మూర్,సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు.అలాగే ఆర్మూర్ పట్టణ మున్సిపల్ నూతన భవన నిర్మాణం కు 7.50కోట్లు నిధులు మంజూరు చేసి అన్ని అనుమతులు ఇవ్వాలని మరియు నియోజకవర్గం లోని పలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అలాగే ఖరీఫ్ పంట కోసం గుత్ప ఎత్తిపోతల నుండి నీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది.అతి త్వరలో సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేసి పనులు జరిగేలా చూస్తానని గుత్ప ఎత్తిపోతల నుండి తక్షణమే నీటిని విడుదలను చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి

## అందరూ సహకరించాలి

- విద్యార్థులకు యూనిఫారాల పంపిణీ
- ఉపాధ్యాయులు, దాతలకు ఘన సన్మానం
- పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత

2లో



షాబాద్( సామాజిక తెలంగాణ)

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని షాబాద్ సర్పంచ్ అశోక్ అన్నారు. షాబాద్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు సర్పంచ్ అశోక్ యూనిఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, దాతలు, గ్రామస్థులు కలిసి పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను విశ్రాంత ఉపాధ్యాయులు లింగప్ప ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు.అలాగే పాఠశాలకు గేటు, ప్రహరీ ఏర్పాటు చేసేందుకు సహకరించిన దాతలు గడ్డం చంద్రయ్య, మధుసూదన్ గౌడ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు అందించిన సహకారం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రామకృష్ణ, గ్రామస్థులు అష్మత్ పాషా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

### రాత్రి విద్యుత్ కోతలు

## గ్రామాల్లో ప్రజల ఇక్కట్లు



సామాజిక తెలంగాణ జగిత్యాల జిల్లా ప్రతినిధి

ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ కోతల కారణంగా ఇళ్లలో ఉక్కపోత పెరిగి చిన్నారులు, వృద్ధులు నిద్రకు ఇబ్బంది పడుతున్నారు. ఫ్యాన్లు పనిచేయక దోమల బెడద కూడా అధికమవుతోంది. విద్యార్థులు రాత్రి వేళల్లో చదువుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు వెలగక గ్రామీణ రహదారులు చీకటిమయంగా మారడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయాల్లో సెల్‌ఫోన్లు, విద్యుత్ పరికరాలు వినియోగించుకోవడంలోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో విద్యుత్ కోతలను తగ్గించి నిరంతరాయంగా సరఫరా చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

### చేపూర్ లో జాతీయ రహదారి

## పక్కన అక్రమ నిర్మాణం..

- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు..



ఆర్మూర్,సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలోని 63వ జాతీయ పక్కన అక్రమ నిర్మాణం చేపట్టిన గ్రామ కార్యదర్శి కనిపించకపోవడం విడ్డూరం.చేపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 63వ జాతీయ రహదారి పక్కన ఒక వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా భారీ షెడ్డు వేసి నిర్మాణం చేపట్టాడు. నిర్మాణం చేసి నెలలు గడుస్తున్న గ్రామ కార్యదర్శి ఈ కట్టడంపై ఏలాంటి చర్యలు చేపట్టలేదు.గ్రామ కార్యదర్శి ఈ అక్రమ కట్టడంపై ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి జిపి పరిధిలో నిర్మాణాలు చేపట్టాలంటే టీఎస్ బిపాస్ ద్వారా అనుమతి పొందాలి. వ్యాపార పరంగా నిర్మాణాలు చేస్తే అనుమతిలో స్పష్టంగా పేర్కొనాల్సి ఉంటుంది. జాతీయ రహదారి పక్కనే భారీ షెడ్డు వేసి నిర్మాణాలు చేసిన గ్రామ కార్యదర్శి మౌనంగా ఉండడంలో అర్థం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.దీనిని అవకాశంగా తీసుకొని గ్రామపంచాయతీ పరిధిలో మరిన్ని అక్రమ నిర్మాణాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఈ అక్రమ నిర్మాణాన్ని డిపిఓ, డిఎల్పిఓలు పరిశీలించి చర్యలు చేపట్టాలి.

## పెర్కిట్ లో కాలువ స్థలంలో నిర్మాణం..



ఆర్మూర్ సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):

ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో సబ్ కాలువ స్థలంలో అక్రమ నిర్మాణం పై అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు.

నిజాంసాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 82/2/1 కాలువ స్థలంలో ఎంజే ఆసుపత్రి ఎదురుగా ఓ వ్యక్తి నిర్మాణం చేపడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో బుధవారం నీటిపారుదల శాఖ,రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేశారు.నీటిపారుదల శాఖ ఏఈ చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు కలిసి ఇరిగేషన్ మ్యాప్ ఆధారంగా కాలువ స్థలాన్ని కొలతలు వేసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ సబ్ కెనాల్ వెడల్పు 30 మీటర్లు (92 ఫీట్లు) ఉంటుందని అధికారులు నిర్ధారించారు. కాలువ స్థలంతో పాటు బఫర్ జోన్ కూడా ఉంటుందని,కాలువ స్థలం మరియు బఫర్ జోన్ లో ఎవరైనా నిర్మాణాలు చేపడితే నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ సర్వేలో నీటిపారుదల శాఖ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను సహించం

నాయకులు హెచ్చరించారు. కేసీఆర్ జోలికి వస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. పాలనపై దృష్టి సారించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని వారు సూచించారు.కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలపై షాద్నగర్ ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని, రాజకీయ విమర్శలకు కూడా ఒక హద్దు ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పుర కౌన్సిలర్లు డాక్టర్ లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, ఇస్మాయిల్, ఖమ్మంపాటి రమేష్, ఇంతియాజ్, ముగ్గు వెంకటాపురం గ్రామ సర్పంచ్ , మేకల కృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, శీలంశెట్టి కిరణ్, రమేష్, బాలు, కట్టా మాజీ ప్రజా ప్రతినిధులు, గంగవరంపు శ్రీనివాసరావు (వెంకటేశ్వరరావు), బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడులు

అధికారులు మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తన రచనలు, కవిత్వం ద్వారా ప్రజల సమస్యలను, సామాజిక అసమానతలను, ప్రజాస్వామ్య విలువలను సమాజం ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కాళోజీ సాహిత్యం ప్రజల్లో చైతన్యం, సామాజిక బాధ్యత, న్యాయం పట్ల అవగాహన కలిగించిందని, ఆయన ఆశయాలు మరియు ప్రజాసేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

## తట్టు నారాయణ అక్రమ అరెస్టు

**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్ 9.**




మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు గురించి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణను శేఖపూర్ మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి లను బుధవారం రోజు ఉదయం ఇంటి వద్ద అరెస్టు చేసి. జహీరాబాద్ రూరల్ పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేస్తూ ఇంకెన్నాళ్లు కాలయాపన చేస్తారు అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి మూడు సంవత్సరాలు అయ్యింది బిల్లులు ఇవ్వడం చేతకాక పోలీసులను ప్రభుత్వ అధికారులను అడ్డు పెట్టుకొని ప్రభుత్వాన్ని నడపాలని చూస్తే రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తట్టు నారాయణ మండిపడ్డారు. పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచుల బిల్లులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే..

ఆర్మూర్,సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు.అలాగే ఆర్మూర్ పట్టణ మున్సిపల్ నూతన భవన నిర్మాణం కు 7.50కోట్లు నిధులు మంజూరు చేసి అన్ని అనుమతులు ఇవ్వాలని మరియు నియోజకవర్గం లోని పలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అలాగే ఖరీఫ్ పంట కోసం గుత్ప ఎత్తిపోతల నుండి నీటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది.దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది.అతి త్వరలో సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేసి పనులు జరిగేలా చూస్తానని గుత్ప ఎత్తిపోతల నుండి తక్షణమే నీటిని విడుదలను చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి తెలిపారు.

## బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక : టీఎన్జీవోస్ నేతలు..




**బషీర్ బాగ్, సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ) :**

తెలంగాణ ఎన్జీవో సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, టీఎన్జీవోస్ పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.డి. ఫకృద్దీన్ అహ్మద్ ఆధ్వర్యంలో బంగారు మైసమ్మ తల్లి బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎన్జీవో సంఘం కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్, కేంద్ర సంఘం సహాయ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాలిద్, శంకర్, పబ్లిసిటీ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, పి ఆర్ ఓ జహంగీర్, ఏపీఆర్ఓ వహీద్, రామకృష్ణ, మహమ్మద్, టీజేఏసీ సిటీ చైర్మన్ శ్రీకాంత్, టీజేఏసీ కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, చందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డా. ఎస్.ఎం. హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఉన్నత న్యాయస్థాన ప్రభుత్వ న్యాయవాదులు, జీపి ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ వెంకట్రాజు గౌడ్, గణేష్ (బుజ్జయ్య ) గౌట్ ప్లీడర్ ఫర్ సిటీ సివిల్ కోర్ట్ , గౌట్ ప్లీడర్ సోమ వెంకటేశ్వరులు, ఏ జీ జూఅ సంతూష్ కుమారి , శ్రవణ్ కుమార్ ఏ జీ పి సర్వీసెస్, హెచ్ సి ప్రశాంత్ ఏ జీ పి సర్వీసెస్ హెచ్ సి రాజు ఏ జీ పి సిటీ సీవీల్ కోర్ట్ , అవినాష్ బూర్గుల ఏ జీ పి సిటీ సివిల్ కోర్ట్ , వేణుగోపాల్ ఏ జీ పి సిటీ సివిల్ కోర్ట్ , వెంకటేష్ యాదవ్ ఏజీపి తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ, శాసనసభాపతి, స్పీకర్ తల్లిపై కొందరు అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దళితుల పట్ల ఆ పార్టీ వైఖరికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.అదేవిధంగా కేటీఆర్ అనుచిత పదజాలంతో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.దళితులు, బీసీలు, అణగారిన వర్గాల పట్ల బీఆర్ఎస్ నాయకుల వైఖరిపై ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని రాజశేఖర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.దళితులు, బీసీలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని రాజశేఖర్ స్పష్టం చేశారు.

# సింగరేణి పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

వేతన ఒప్పంద ప్రక్రియను వేగవంతం చేయాలని, 12వ జేబీసీసీఐ (JBCCI)ని వెంటనే ఏర్పాటు చేసి కార్మిక సంఘాలతో చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు, సేవా నిబంధనలు, సింగరేణికి రావాల్సిన బకాయిలు చెల్లించాలిసింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గుకు సంబంధించి రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల నుంచి సంస్థకు రావాల్సిన బకాయిలు పేరుకుపోవడం ఆందోళనకరమని బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపులో జాప్యం చేస్తూనే సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాలని చెప్పడం పరస్పర విరుద్ధమని అన్నారు.వాటాల పునర్వ్యవస్థీకరణపై బీఎంఎస్ ప్రతిపాదనసింగరేణిలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం, తెలంగాణ ప సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వ వాటాను 51 శాతానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాటాను సింగరేణి నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఉండాలని స్పష్టం చేశారు.పెండింగ్ సమస్యలను పరిష్కరించాలిసింగరేణిలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మిక డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టుల భర్తీ, నియామక ప్రక్రియ, ప్రమోషన్లు, వేతన సంబంధిత సమస్యలు, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు, వైద్య సదుపాయాలు, గని భద్రత, ఉద్యోగ కోరారు.అలాగే సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త బొగ్గు బ్లాకులు పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. కాపాడటమేనని అన్నారు. సింగరేణి పరిరక్షణ, 12వ వేతన ఒప్పందం, 12వ జేబీసీసీఐ ఏర్పాటు, బకాయిల విడుదల, కార్మికుల సమస్యల పరిష్కారం, చైతన్యపరుస్తున్నామని తెలిపారు.భవిష్యత్ కార్యాచరణపై చర్చసదస్సులో సింగరేణి పరిరక్షణ, 12వ వేతన ఒప్పందం, 12వ జేబీసీసీఐ ఏర్పాటు, సంస్థకు రావాల్సిన బకాయిలు, పెండింగ్ కార్మిక సమస్యలు, .ఈ కార్యక్రమంలో ఏ బి కె ఎం ఎస్ నాయకులు మంద రమా కాంత్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వడ్డేపల్లి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ వై. సారంగపాణి, బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి సాయవేని సతీష్, కాంట్రాక్ట్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు, ఎస్సీ, బీసీ సంఘాల పిలుపునిచ్చారు.

# షాబాద్ బస్టాండ్‌లో విద్యార్థిపైకి దూసుకెళ్లిన బస్సు

**- ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థి కాలు విరిగిన ఘటన**

**- మోడల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి జశ్వంత్‌కు తీవ్ర గాయం**

**-బస్టాండ్‌లో బస్సుల వేగంపై ప్రయాణికుల ఆందోళన**

షాబాద్( సామాజిక తెలంగాణ)




షాబాద్ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురై ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, వేగంగా బస్సును నడపడంతో విద్యార్థి కాలుపై బస్సు వెళ్లడంతో కాలు విరిగినట్లు సమాచారం.అంతారం గ్రామానికి చెందిన జశ్వంత్ షాబాద్ మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. బుధవారం బస్టాండ్‌లో ఉన్న సమయంలో రేగడి చిలుక మరి మార్గం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లోకి వచ్చింది. ఈ క్రమంలో డ్రైవర్ బస్సును వేగంగా ముందుకు నడపడంతో జశ్వంత్ కాలుపై బస్సు చక్రం వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాదంలో విద్యార్థి కాలు విరిగిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాఠశాలకు వెళ్లే వయసులో ఉన్న విద్యార్థిపై బస్సు చక్రం



వెళ్లడం పట్ల విద్యార్థి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బస్టాండ్‌లో ప్రయాణికులు, విద్యార్థులు, చిన్నారులు సంచరిస్తున్న సమయంలో బస్సులను డ్రైవర్లు అప్రమత్తంగా, నెమ్మదిగా నడపాల్సి ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బస్టాండ్‌లో బస్సుల రాకపోకల సమయంలో వేగ నియంత్రణపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### వినాయక మండపమును ప్రారంభించిన

# మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్.

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్**

**మున్సిపాలిటీ న్యూస్, సెప్టెంబర్ 9 చౌటుప్పల్ మున్సిపల్ ,**

కంచరకుంట్ల కాలనీ యందు నూతనంగా ఏర్పాటు చేసిన వినాయక మండపము ను మునిసిపల్ చైర్మన్ మోగుదాల పావనిరమేష్ గౌడ్ గారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది . మునిసిపల్ చైర్మన్ పావని గారు మాట్లాడుతూ వినాయక మండపం కోసం 15 లక్షల విలువైన స్థలం విరాళం గా ఇచ్చి, మండప నిర్మాణం జరిపించిన శ్రీ కంచరకుంట్ల సత్తి రెడ్డి జానకమ్మ గార్లను అభినందించారు . ఈ భూ దానం ద్వారా వారికి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని చెప్పారు. కాలనీ వాసులు చెత్త ని చెత్త వాహనాలలోని వేయాలని. పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్స్ పాక చిరంజీవి గారు మాట్లాడుతూ భూదాత కంచరకుంట్ల కుటుంబానికి మంచి జరగాలని కోరారు. కాలనీ అభి వృద్ధికి ఎల్లపుడు కృషి చేస్తామన్నారు, సర్ ప్రోగ్రామ్ పైన అవగాహన కల్పించారు.17 వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి, పిఎసి ఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ చౌటుప్పల్ లో వెనకబడిన కాలనీలు గా ఉన్న కంచరకుంట్ల కాలనీ వాసులందరూ ఒక సొసైటీ గా ఏర్పడి కాలనీ సమస్యల పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి గార్లు కంచరకుంట్ల కాలనీ లో మొక్కలు నాటారు , కంచరకుంట్ల సత్తి రెడ్డి గారు మాట్లాడుతూ.... కాలనీ అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ కి కావలిసిన 400 గజాల సొంత స్థలాన్ని విరాళం గా ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల విప్లవ్ ,



చింతల ఉమా మహేశ్వరి, ఎస్ కే. జానీబాబు, తాదురి పరమేష్ లు పాల్గొన్నారు.

### ప్రజాపాలన 1000 రోజుల

# సంబరాలు 53వ డివిజన్‌లో ఘనంగా ర్యాలీ

**- పాల్గొన్న మేయర్ మహంకాళి స్వామి ఎమ్మెల్యే గారి సతీమణి మనాలి టాగూర్**

సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గోదావరిఖని 53వ డివిజన్‌లో కార్పొరేటర్ గట్ల రమేష్ గారి ఆధ్వర్యంలో ప్రజాపాలన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లిగడ్డల బజార్ నుంచి ప్రారంభమైన ర్యాలీ తిరుమలనగర్, విజయనగర్, ఎల్‌బీ నగర్, రమేష్ నగర్ మీదుగా కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు వెళ్లారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ , రామగుండం మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారని అన్నారు.రామగుండం ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, పార్కులు, తాగునీటి సరఫరా, ఎస్టీపీలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతూ నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. అయితే ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వాస్తవాలను తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలకు తగిన సమయంలో ప్రజలే సమాధానం చెబుతారని స్పష్టం చేశారు.ప్రజాపాలన 1000 రోజుల సందర్భంగా 53వ డివిజన్‌లో నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్పొరేటర్ గట్ల




రమేష్ తెలిపారు. ప్రజల సహకారంతో 53వ డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండి ముస్తఫా, సహజ రాజేందర్, బాల రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరణి జలపతి, కడారి నారాయణ, పులి రమేష్,స్వరాజ్, నరేందర్ రెడ్డి, బడికల రవీందర్, అడప సాయి కిరణ్, అశోక్, రహీం, వీరేశం, అడప కృష్ణ,మరియు కార్యకర్తలు, మహిళా , యువజన నాయకులు డివిజన్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కృష్ణవేణి ఉపాధ్యాయులకు

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

## - పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఘన సత్కారం

**సెప్టెంబర్ 9: సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తూ, విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న కృష్ణవేణి పాఠశాలలు, గోదావరిఖని ఒ చీూజ ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం దక్కింది.ు=ూూహూ--పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ×ూూ గారి చేతులమీదుగా కృష్ణవేణి పాఠశాలలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులు "ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు" అందుకున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న వారిలో:- ఎం. రామకృష్ణ - ఎన్. రాజిరెడ్డి - పి. సత్యనారాయణ- సి.హెచ్. శైలజ - కె. మంజుష గారు- పి. రాంబాబు ఉన్నారు.ఈ సందర్భంగా ఖూ ూఎష్ట్రశీశీశ్రీం, గోదావరిఖనిఒచీూజ చైర్మన్ శ్రీ పి. శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ పి. మంజుల శ్రీనివాస్ రెడ్డి అవార్డు గ్రహీతలను అభినందించారు.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని యాజమాన్యం ప్రశంసించింది. ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతమైన సేవలకు ఈ పురస్కారాలు గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు."ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచింది"ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారి సేవలను ప్రోత్సహించిన TRASMA--పెద్దపల్లి జిల్లా బృందానికి కృష్ణవేణి పాఠశాలల యాజమాన్యం, అవార్డు గ్రహీతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని అవార్డు గ్రహీతలు తెలిపారు.ఉపాధ్యాయుల సేవలకు దక్కిన గౌరవంవిద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, క్రమశిక్షణను పెంపొందిస్తూ విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు లభించిన ఈ గౌరవం కృష్ణవేణి పాఠశాలల విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచిందని



యాజమాన్యం పేర్కొంది.ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు కృష్ణవేణి పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుంటాయని యాజమాన్యం తెలిపింది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ అప్రజాస్వామికం

### రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం



**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్ 9.**

జహీరాబాద్ అసెంబ్లీ అంటే అధికార పార్టీకి మాత్రమే చెందిన వేదిక కాదు.. ప్రజల సమస్యలను చర్చించే ప్రజాస్వామ్యానికి పవిత్రమైన దేవాలయం.ప్రజలు ఎన్నుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తుంటే, వారి సమస్యలను చర్చించకుండా సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ వై. నరోత్తం అన్నారు.ప్రజల గొంతుకగా నిలిచిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం అంటే ప్రజల గొంతును అణచివేయడమే. ప్రతిపక్షాన్ని భయపెట్టడం, ప్రశ్నించే గొంతులను మూయించడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు.రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, పేదల సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగాలి. ప్రజల సమస్యలను వినకుండా సస్పెన్షన్లు విధించడం కాదు.. వాటికి పరిష్కారాలు చూపించాలి.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్లను వెంటనే ఉపసంహరించాలి. ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి.

# సమస్యల పరిష్కారానికి సమరశంఖం..

**- సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్' మహా ధర్నాను విజయవంతం చేయండి : మంచిర్యాల జిల్లా టీజీఈజేఏసీ పిలుపు.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (సామాజిక తెలంగాణ):**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన 'చలో హైదరాబాద్' పిలుపునకు మంచిర్యాల జిల్లా నుంచి అపూర్వ స్పందన లభించాలని జిల్లా నాయకత్వం ఆకాంక్షించింది.రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన మహా ధర్నా జిల్లా ఉద్యోగ వర్గ ఐక్యతకు సత్తా చాటే వేదిక కావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి మాట్లాడుతూ.. కార్యాలయ సహాయకుడి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు, ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయుడు, పెన్షనర్ తమ సొంత బాధ్యతగా భావించి వేలాదిగా తరలిరావాలన్నారు. ఇది కేవలం ధర్నా మాత్రమే కాదు, తమ హక్కుల కోసం చేస్తున్న న్యాయపోరాటమని స్పష్టం చేశారు. ఈ మహా ధర్నా ద్వారానే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-చైర్మన్లు పొన్నమల్లయ్య, శ్రీపతి బాపురావు, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కార్యదర్శులు నడిమెట్ల సత్యనారాయణ, తంగళ్లపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మూర్ అర్బన్ మండల స్థాయి క్రీడలు నలంద హైస్కూల్ లో..




**ఆర్మూర్,సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):**

ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్లో మండల స్థాయి క్రీడా పోటీలు (ఎస్ జి ఎఫ్) సెప్టెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీవరకు మూడు రోజులు పాటు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని నలంద యాజమాన్యం తెలిపారు. ఈ యొక్క ఆర్మూర్ అర్బన్ మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనన్నారు.కాబట్టి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కన్వీనర్ ఎంఈఓ రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. గోపిరెడ్డి కోరారు. గురువారం నుండి జరగబోయే మండల స్థాయి అర్బన్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బావేష్ మిశ్రా,జిల్లా డీఈవో పార్శీ అశోక్ కుమార్,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు ముఖ్య అతిథులు గా రానున్నారు.ఈ మండల స్థాయి క్రీడ పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గోపిరెడ్డి,కన్వీనర్ గా ఆర్మూర్ ఎంఈఓ రవీందర్, కో-కన్వీనర్ గా లక్కారం సాగర్ నలంద స్కూల్ ప్రిన్సిపాల్ వ్యవహరించనున్నారు.

## దళిత సంఘాలను అవమానిస్తే సహించేది లేదు..

**నకిరేకల్ సెప్టెంబర్ 9 (సామాజిక తెలంగాణ)**

దళిత సంఘాలుఅసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా కెసిఆర్ కుట్రలో భాగంగానే, అసెంబ్లీ ముందు గారడి వేషాలు ఆ గ్రామాల్లో భాగంగానే దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అనరాని మాటలు అంటూ దూషించిన బిఆర్ఎస్ నాయకులను చట్ట ప్రకారం శిక్షించాలికేసీఆర్ కుట్రలో భాగంగానే దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించిన సందర్భంగా ఆ వాక్యాలను కడిస్తూ ప్రభుత్వ విప్ గౌ నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఫామ్ హౌస్ బుట్టలో భాగంగా చావు డబ్బు నిరసన తెలిపితే అహంకారపూరితమైన



దురా అనుచరులు దొర నడిచిన దారిలో దళితులు నడిచినరు అనే అవమాని పసుపు నీళ్లతో కడగడాన్ని ఈ దళిత సమాజం బిఆర్ఎస్ పార్టీని క్షమించదు ఈ ఘటన దళిత సంఘాల తరఫున తీవ్రంగా ఖండిస్తూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బందు పెడతామంటూ దళిత సంఘాలు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం పశుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జిల్లా పృథ్వీరాజ్, జువ్విగూడెం సర్పంచ్అనిల్ కుమార్, తిరుమలగిరి సర్పంచ్ బోడ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, వీరన్న యువసేన అధ్యక్షులు మాదాసు నరసింహ, మేడి అశోక్ చెరువుగట్టు గుట్ట ఆలయ డైరెక్టర్ మహేష్, చింత మనోజ్ కాలపాక శివ భాషపాక మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖనిలోని గణేష్ మండప నిర్వాహకుల సమావేశం

**- స్థానిక కోదండ రామాలయం**

**ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది**

**సెప్టెంబర్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

ఈ సమావేశానికి మండప నిర్వాహకులు అధిక సంఖ్యలో హాజరై తమ యొక్క అభిప్రాయాలు నగరంలో ఉత్సవాలపై నెలకొన్న సమస్యలు రోజురోజుకు హిందూ భక్తులపై ఆంక్షల పేరుతో పెరుగుతున్న ఇబ్బందులు గురించి చర్చించడం జరిగింది. చాలా సమస్యలు చర్చించి ఉత్సవ సమితి భక్తుల సమిష్టిగా కొన్ని నిర్ణయాలు తీర్మానాలు చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలపై ఇబ్బందులు పెడితే ప్రత్యక్ష ఉద్యమాలకు ఏమాత్రం వెనకాడబోమని ఉత్సవ సమితి తీసుకునే ప్రతి నిర్ణయానికి ముందుంటామని మండపనిర్వాకులు తెలియజేయడం జరిగింది.శ్రీగణేష్ ఉత్సవ సమితి గోదావరిఖని.సమావేశ 12 తీర్మానాలు ప్రతి మండపంలో శ్రీబాలగంగాధర్ తిలక్, శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ ఫోటోలను ఏర్పాటు చేసుకోవాలి.1.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని తీర్మానించడమైనది.2.మండపాల నిర్వాహకుల పరస్పర కులాంతరాలు లేకుండా, సమరసత భావనతో కలిసి ఉండాలి.3.హిందూ ధర్మం సంస్కృతి సాంప్రదాయం పరిరక్షణ యువత కాపాడే విధంగా, మన హిందు పద్ధతులతో ఉత్సవాలు ఏర్పాటు చేయాలి.4.పారిశ్రామిక ప్రాంతంలోని గణపతి మండపాలకి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలి.5.నగరంలో 9రోజులు అన్ని కూడళ్లలో లైటింగ్ ఏర్పాటు చేయాలి.6.గోదావరిఖని చౌరస్తాలో నిమజ్జనం రోజున గత 30 సంవత్సరాలుగా జరిగిన విధంగా శోభాయమానమైన హిందూ ఆధ్యాత్మిక వాతావరణంలో, హిందూ వక్తల ప్రేరణదాయకమైన సందేశంతో ఏర్పాటు ఉండాలి. ఇతర సౌండ్ సిస్టం డీజే లు చౌరస్తాలో ఉండకూడదని మండప నిర్వాహకుల అభిప్రాయంతో తీర్మానించడం జరిగింది.7.నిమజ్జనం రోజున గోదావరిఖని చౌరస్తాలో రాజకీయాలకి, కులాలకి, వర్గాలకి, వర్ణాలకు అతీతంగా నాయకులని ఒకే వేదికపైకి తీసుకొచ్చి హిందు ఐక్యతని చాటాలని తీర్మానించడం జరిగింది.8.పోలీస్ శాఖ మరియు ఇతర అధికారులు పర్మిషన్ల పేరుతో భక్తులను వేధింపులు సహించేది లేదని తెలపడం జరిగింది.9.నగరంలోని రోడ్ల మరమ్మత్తులు మరియు రోడ్డుకిరువైపులా రహదారి వెడల్పు పూర్తిచేయాలని తెలియజేయడం జరిగింది.10.హిందు ఉత్సవాలపై, హిందు భక్తులపై, నిబంధనల పేరుతో అనుచిత వాక్యలు, అవహేళన పదాలు, చేస్తే ఊరుకునేది లేదని తెలపడం జరిగింది.11.నగరంలో ఉత్సవాలు మరియు నిమజ్జనం ఏర్పాట్లు సకాలంలో పూర్తిచేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలకు కార్పొరేషన్ అధికారులు పనులు పూర్తి చేయాలని తెలపడం జరిగింది.12.హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇతర మతస్తులు అధికారులు మాట్లాడితే



ఊరుకునేది లేదని ఐక్యంగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని మండపనిర్వాకులు తీర్మానించడం జరిగింది.హిందూ వ్యతిరేక విధానాలకు ఎవరు చేసిన ఉద్యమం చేయడానికి ఏమాత్రం వెనుకాడేది లేదని సమస్యల పరిష్కారం కోసం హిందూ సమాజాన్ని సంఘటన చేసి ఉద్యమం చేస్తామని హిందూ సమాజానికి పిలుపునిస్తూ సకాలంలో పనులు పూర్తి చేసి ఉత్సవాలకి సహకరిస్తూ వైభవంగా జరిపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలపడం జరిగింది.ఈ సమావేశంలో నగరంలోని 300 మండపాల నిర్వాకులు పాల్గొని ఉత్సవాలపై సమీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శ్రీగణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మరియు నగరంలోని యువత పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అభివృద్ధికి వేగం..

**- టేకుమట్ల, ఇందారం పంచాయతీలలో**

**అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు ఆకస్మిక తనిఖీ**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (సామాజిక తెలంగాణ):**

అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం పెంచడమే లక్ష్యంగా జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. సహాయ పథక సంచాలకులు కె. శ్రీనివాస్ తో కలిసి టేకుమట్ల, ఇందారం గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.టేకుమట్లలో జలసిరి పనుల పరిశీలనమొదట టేకుమట్ల గ్రామ పంచాయతీని సందర్శించిన అధికారులు, అక్కడ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి వ్యవసాయ కుంటల పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని క్షేత్ర సిబ్బందికి గట్టిగా సూచించారు. అనంతరం గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వర్షాకాలంలో వంట గదిలోకి నీరు చేరకుండా తరగతి గది ముందు, లోపల పటిష్టమైన నేల పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఇందారంలో ఓటరు జాబితా సవరణపై దిశానిర్దేశం.అనంతరం ఇందారం గ్రామ పంచాయతీకి చేరుకుని క్కడ జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా తీవ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల నమోదును వేగవంతం చేయాలని నమోదు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. ఓటరు జాబితాలో పేరు నమోదు కానివారు, తప్పులు ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇదే సరైన సమయమని భరోసా ఇచ్చారు. ప్రకటనలు అందుకున్న ప్రతి ఒక్కరూ సంబంధిత ధృవపత్రాలను సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.






ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి, సమన్వయ అధికారులు, సాంకేతిక సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల గొంతు నొక్కితే.. ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు!

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండించిన పట్నం అవినాష్ రెడ్డి
- ప్రజా సమస్యలపై చర్చించకుండా సస్పెన్షన్లు విధించడం ప్రజాస్వామ్యమా?
- రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగాలి
- ఎమ్మెల్యేల సస్పెన్షన్లు వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాని..డిమాండ్ చేశారు

**షాబాద్( సామాజిక తెలంగాణ)**
ప్రజలు ఎన్నుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తుంటే, వాటిపై చర్చించకుండా వారిని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతును సస్పెన్షన్ల పేరుతో అణచివేయడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వంపై మండిపడ్డారు.ప్రజల గొంతుకగా నిలిచిన ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం అంటే ప్రజల గొంతును అణచివేయడమేనని ఆయన అన్నారు. ప్రతిపక్షాన్ని భయపెట్టడం, ప్రశ్నించే గొంతులను మూయించడం ప్రజాస్వామ్య విధానం కాదని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ వేదికగా చర్చించి, వాటికి పరిష్కారాలు చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, పేదల ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరగాలని అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను వినకుండా సస్పెన్షన్లు విధించడం కాకుండా, సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్లను తక్షణమే ఎత్తివేయాలని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చకు పూర్తి స్థాయి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున పట్నం అవినాష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల తరపున ప్రశ్నించే గొంతులను అణచివేయడం మానుకుని, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతిపక్షానికి గౌరవం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు.


పట్నం అవినాష్ రెడ్డి
మాజీ జడ్పీటీసీ

## జమ్ములమ్మ తల్లిని దర్శించుకున్న
# పూర్ణిమ మెడికల్ కాలేజ్ బృందం





**జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) సెప్టెంబర్ 09:**
బుధవారం జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రసిద్ధిగాంచిన జమ్మిచేడు జమ్ములమ్మ తల్లిని రాయచూర్ జిల్లా పూర్ణిమ మెడికల్ కాలేజ్, హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ప్రొఫెసర్ కీర్తి ప్రియ, సురేష్‌తో పాటు వైద్య విద్యార్థులు దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యుడు అభిలాష్, జర్నలిస్ట్ భాషా ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం జమ్ములమ్మ ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతతో పాటు పరశురాముడి ఆలయ గొప్పతనాన్ని వారికి వివరించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కీర్తి ప్రియ మాట్లాడుతూ.. జమ్మిచేడు జమ్ములమ్మ తల్లిని తొలిసారిగా దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. త్వరలోనే గద్వాల పట్టణంలో పూర్ణిమ మెడికల్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ మల్దకల్ శంకర్, జర్నలిస్ట్ రవి ప్రకాష్, జిల్లా ఉపసర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్,బిజ్వారం తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు




**భువనగిరి, సెప్టెంబర్ 9సామాజిక తెలంగాణ**
స్థానిక జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్,సింగన బోయిన మల్లేశం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజాకవి,స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్క రించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ ఆయన చిత్రపటానికి పూల మాలవేసి మాట్లాడుతూ "నా గొడవే నా కవిత" అన్యాయాన్ని ఎదిరించడమే నిజమైన జీవితం లిప్రజల గొంతుకే నా గొంతుక పుట్టుక నీది చావు నీది బతుకశీత దేశానిది అనే నినాదంతో విద్యార్థులు ఇలాంటి వ్యక్తులను స్మరించు కుంటూ ఆదర్శంగా తీసుకుంటూ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్ ఇస్తారి,సుధా కిషోరీ మరియు అధ్యాపక బృందం మరియు (విద్యార్థులు) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజాపాలనపై పోస్టర్ ఆవిష్కరణ

- ప్రతి ఇంటికి ప్రజాపాలన అంశం
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి (సెప్టెంబర్ 9), సామాజిక తెలంగాణ.**
సత్తుపల్లి మండలం, కొత్తూరులో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమల ఆనందబాబు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కొత్తూరు గ్రామ సర్పంచ్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండ్ల. కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో
# కాకులవరం గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు

- రూ.11.85 కోట్లతో పాఠశాల ఏర్పాటు



**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) సెప్టెంబర్ 09:**
గద్వాల నియోజకవర్గంలోని కాకులవరం గ్రామానికి రూ. 11.85 కోట్ల నిధులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైంది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో పాఠశాల మంజూరు కావడంతో గ్రామ సర్పంచ్ బండారి జయరాముడు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ జయరాముడు మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా విద్యార్థులకు ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషికి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేల చెరువు సుభాన్,కాకుల వరం టి.రామచంద్రుడు, కొట్టం రాంచంద్రుడు, శివ, వెంకట్ రాజా, దాస్, బి.ఆంజనేయులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంచి అలవాట్లే విద్యార్థిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయి..

- ప్రముఖ సైకాలజిస్ట్, కార్పొరేట్ ట్రైనర్ డా. శ్రీనివాస్ అడ్డిగ..



**ఆర్మూర్,సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ):**
విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ,లైఫ్ స్కిల్స్, విలువల ప్రాధాన్యతపై కాంతి హై స్కూల్,పెర్కిట్ - ఆర్మూర్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్,కార్పొరేట్ ట్రైనర్ డా.శ్రీనివాస్ అడ్డిగ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తరగతి గదిలో ఎలా ఉండాలి? క్రమశిక్షణ ఎలా పాటించాలి? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం నేటి అవసరం అన్నారు.క్రమశిక్షణ అంటే భయంతో నియమాలు పాటించడం కాదు,మనకు మనమే సరైన నియమాలు పెట్టుకుని వాటిని ఇష్టంతో పాటించగలగడమే అసలైన క్రమశిక్షణ అని వివరించారు.నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యపుస్తక జ్ఞానం, మంచి మార్కులు సాధించడం మాత్రమే విజయానికి సరిపోదని అన్నారు.విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలోక్రమశిక్షణ,బాధ్యత, సమయపాలనఆత్మవిశ్వాసం,భావోద్వేగ నియంత్రణకమ్యూనికేషన్ స్కిల్స్, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంసమస్యలను పరిష్కరించే నైపుణ్యం వంటి లైఫ్ స్కిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.మంచి విలువలు,మంచి అలవాట్లే విద్యార్థిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయని, చిన్న వయసు నుండే వాటిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం చివరలో విద్యార్థుల సందేహాలను డా.శ్రీనివాస్ అడ్డిగ నివృత్తి చేశారు.
అతిథిగా విచ్చేసిన డా. శ్రీనివాస్ అడ్డిగ కి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

## సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
# ఎమ్మెల్సీల సభ్యత్వం రద్దు చేయాలి

- మధు నాయుడు కాంగ్రెస్ డిసిసి జిల్లా సెక్రెటరీ



**జోగులాంబ గద్వాల జిల్లాజోగులాంబ**
**గద్వాల జిల్లా,ఎర్రవల్లి మండలం ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) సెప్టెంబర్ 9:**
తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై టీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, నవీన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ సెక్రటరీ మధు నాయుడు తీవ్రంగా ఖండించారు.శాసనసభాపతి పదవికి ఉన్న గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని ఆయన అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న సభాపతిపై వ్యక్తిగతంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.దళిత వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభాపతి పదవిలో ఉండటాన్ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని కాంగ్రెస్ డి సి సి జిల్లా సెక్రటరీ మధు నాయుడు పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు, విమర్శలు సహజమే అయినప్పటికీ రాజ్యాంగ పదవులను కించపరిచే స్థాయికి దిగజారడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు.ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, నవీన్ రెడ్డిల వ్యాఖ్యలను ప్రభుత్వం, శాసనసభ తీవ్రంగా పరిగణించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సభ్యత్వాలను రద్దు చేయాలని డిసిసి సెక్రటరీ మధు నాయుడు డిమాండ్ చేశారు.

# నాతాళ్ల గూడెం వాసికి డాక్టరేట్ ప్రదానం







**భువనగిరి,సెప్టెంబర్ 9సామాజిక తెలంగాణ**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన జూకంటి వెంకటయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్ డి డాక్టరేట్ పట్టాను అందజేసింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కుమార్ , చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన భారత్ బయోటెక్ హైదరాబాద్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం ఎల్లా చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను అందచేశారు. విశ్వవిద్యాలయ సహ ఆచార్యులు డాక్టర్ ఎం రమణ పర్యవేక్షణలో "ఏ రోల్ ఆఫ్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇన్ గవర్నెన్స్,రూరల్ డెవలప్మెంట్: ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం అతనికి పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది . తన పిహెచ్డి పరిశోధనకు సహకరించిన రాజనీతి శాస్త్ర విభాగ ఆచార్యులు సహా ఆచార్యులు మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విదేశీ విద్య, ఉద్యోగం, వీసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి..



బషీర్ బాగ్, సెప్టెంబర్ 09 (సామాజిక తెలంగాణ) :
విదేశీ విద్య, ఉద్యోగాలు, వీసాల విషయంలో విద్యార్థులు, యువత, ఉద్యోగార్థులు, వారి తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అంతర్జాతీయ న్యాయ నిపుణులు డాక్టర్ కరణం రాజేష్ కుమార్, ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ లు సూచించారు. ఆర్బీ లా చాంబర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ అంశాలపై నిపుణులు వివరించారు. నందూస్ వరల్డ్' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూకే, యూఎస్ఏ, కెనడా సింగపూర్, యుఏ ఈ తదితర దేశాల్లో ఉన్నత విద్య, ఉద్యోగాలు, వీసా ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ, కోర్సు, ఎంప్లాయర్, స్పాన్సర్ లైసెన్స్, వీసా కేటగిరీ, ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్, సి ఎ ఎస్, సివోఎస్ , రీఫండ్ నిబంధనలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. యుకె లో విద్యార్థులకు సంబంధించిన సి ఏ ఎస్, సి వో ఎస్ వంటి ముఖ్యమైన పత్రాల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. స్పాన్సర్, ఎంప్లాయర్ వివరాలు, స్పాన్సర్ లైసెన్స్, ఎలక్ట్రానిక్ స్పాన్సర్‌షిప్ రికార్డులను తప్పనిసరిగా ధృవీకరించాలని సూచించారు. విదేశీ విద్య, ఉద్యోగం, వీసా, ఇమ్మిగ్రేషన్ సేవలు అందించే కన్సల్టెన్సీల విషయంలో కూడా జాగ్రత్త అవసరమని పేర్కొన్నారు. జీ ఎస్ టి ట్యాక్సేషన్, బిజినెస్ రిజిస్ట్రేషన్, కాంట్రాక్టులు, వినియోగదారుల హక్కులు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలు అందుతున్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.మోసాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కన్సల్టెన్సీ ద్వారా ఉద్యోగ ఆఫర్, అడ్మిషన్ లేదా వీసా డాక్యుమెంట్లు అందినప్పుడు వాటి నిజానిజాలను సంబంధిత సంస్థల ద్వారా ధృవీకరించకుండా డబ్బులు చెల్లించవద్దని నిపుణులు హెచ్చరించారు. కే వై సి, బ్యాంక్ పేమెంట్ ట్రయిల్, ఇన్వాయిసులు, జీఎస్టి, రికార్డులు, రాతపూర్వక ఒప్పందాలు, విదేశీ ఏజెంట్ ఒప్పందాలు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలన్నారు.చీటింగ్, ఫోర్జరీ, నకిలీ ఎలక్ట్రానిక్ రికార్డుల వంటి మోసాలకు పాల్పడితే భారతీయ న్యాయ సంహిత సంహిత 2023లోని సెక్షన్ 318 తదితర చట్టపరమైన నిబంధనలు వర్తించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు వివరించారు. అవసరమైన సందర్భాల్లో న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలని సూచించారు.

# దళిత ద్రోహులుగా కేసీఆర్, కేటీఆర్

- కె.రాజశేఖర్ మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు



జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) సెప్టెంబర్ 09 :
మల్దకల్ మండలం : బిఆర్ఎస్ అధినేత కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దళితుల పట్ల తమ వైఖరిని మరోసారి బయటపెట్టారని మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజశేఖర్ విమర్శించారు.బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ, శాసనసభాపతి, స్పీకర్ తల్లిపై కొందరు అనుచిత, అసభ్యకర వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం దళితుల పట్ల ఆ పార్టీ వైఖరికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.అదేవిధంగా కేటీఆర్ అనుచిత పదజాలంతో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.దళితులు, బీసీలు, అణగారిన వర్గాల పట్ల బీఆర్ఎస్ నాయకుల వైఖరిపై ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని రాజశేఖర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.దళితులు, బీసీలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని రాజశేఖర్ స్పష్టం చేశారు.

# క్షేత్రంలోనే పాలన.. ప్రజల్లోనే పరిష్కారం..

## - జైపూర్ మండలంలో జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ విస్తృత పర్యటన





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (సామాజిక తెలంగాణ):
ప్రజా సమస్యల పరిష్కారం క్షేత్రస్థాయిలోనే జరగాలనే దృఢ సంకల్పంతో జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ బుధవారం జైపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. పాలన పారదర్శకంగా, వేగంగా సాగాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026లో భాగంగా మ్యాపింగ్ కాని, క్రమబద్ధీకరణ జాబితాలోని ఓటర్లకు జారీ చేసిన ప్రకటనలకు సంబంధించి వారు అందజేస్తున్న ధృవపత్రాల పరిశీలనలో జాప్యం తగదని స్పష్టం చేశారు. నర్వ గ్రామంలో సవరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితాలో మిగిలిపోకూడదని, క్షేత్ర స్థాయి అధికారులు, ప్రతినిధులు సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని సూచించారు. అనంతరం టేకుమట్ల గ్రామంలో తహసిల్దార్ వనజారెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావుతో కలిసి సవరణ తీరును సమీక్షించారు.అలాగే కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని పట్టిక ప్రకారం సకాలంలో అందించి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి నమోదును పెంచాలని పిలుపునిచ్చారు.అనంతరం వేలాల గ్రామంలోని ఇసుక తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించిన పాలనాధికారి, అధికారిక వెబ్సైట్ ద్వారా జరుగుతున్న సరఫరా ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న ప్రతి వినియోగదారుడికి నమోదు ప్రకారం నిర్ణీత గడువులోగా ఇసుక అందేలా చూడాలని స్పష్టం చేశారు. అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉంచాలని, అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ జూకంటి వెంకన్నను సన్మానించిన

# ఆర్టీఐ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్



భువనగిరి, సెప్టెంబర్ 9సామాజిక తెలంగాణ
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్ళ గూడెం గ్రామానికి చెందిన జూకంటి వెంకటయ్య (వెంకన్న) ను బుధవారం భువనగిరి లో యునైటెడ్ ఫోరం ఫర్ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జూకంటి వెంకటయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం 85 వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. ఉస్మానియా యునివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రమణ పర్యవేక్షణలో "ఏ రోల్ ఆఫ్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇన్ గవర్నెన్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్" అనే అంశంపై పరిశోధన చేసి యునివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. దేశంలో సమాచార హక్కు చట్టం-2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ప్రజాస్వామ్యం లో పాలకులు సుపరిపాలన, జవాబుదారీతనం, నిస్వార్థ సేవలు అందించడానికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, జూకంటి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

లక్కారం సర్వీస్ రోడ్డులో భారీ గేట్లు..

# వాహనదారులకు ఇబ్బందులు



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా,
చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, సెప్టెంబర్ 9
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో లక్కారం సర్వీస్ రోడ్డులో గత ఐదు రోజులుగా అడ్డంగా ఏర్పాటు చేసిన భారీ గేట్లు తొలగించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడిన సమయంలో సర్వీస్ రోడ్డు వెంట వాహనాలు రాకుండా ఉండేందుకు కాలనీవాసులు ఈ గేట్లను ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు.ప్రస్తుతం సర్వీస్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ లేకపోయినా గేట్లను తొలగించకపోవడంతో స్కూల్ బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులు, ఆటోలు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గేట్లను పరిస్థితులకు అనుగుణంగా తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్డుకు సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి భారీ గేట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చింతపల్లి మండలంలో డీఈవో ఆకస్మిక తనిఖీలు





చింతపల్లి,సెప్టెంబర్09 (సామాజిక తెలంగాణ)
చింతపల్లి: నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) సుసింధర్ రావు చింతపల్లి మండలంలోని పలు పాఠశాలలను బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యాస స్థాయి, బోధనాభ్యాస ప్రక్రియలను పరిశీలించారు.ఆరు పాఠశాలల్లో పరిశీలనడీఈవో జడ్పీహెచ్ఎస్ చింతపల్లి, కేజీబీవీ చింతపల్లి, జడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి, జడ్పీహెచ్ఎస్ కుర్మేడు, ఎంపీపీఎస్ కుర్మేడు గేట్, ఎంపీపీఎస్ చింతపల్లి పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమెడియల్ తరగతుల తీరును పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా ముచ్చటఈ సందర్భంగా విద్యార్థులతో డీఈవో నేరుగా మాట్లాడి వారు చదువుతున్న అంశాలపై అవగాహనను తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలిస్తూ వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టివిద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీఈవో సూచించారు. రెమెడియల్ తరగతులను సమర్థవంతంగా నిర్వహించి, అభ్యాసంలో వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని ఆదేశించారు. బోధనాభ్యాస కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.డీఈవోతో కలిసి ఎంఈవో పాఠశాలల సందర్శనడీఈవో సుసింధర్ రావుతో పాటు చింతపల్లి మండల విద్యాధికారి (ఎంఈవో) ఎన్. అంజయ్య పాఠశాలల సందర్శనలో పాల్గొన్నారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల అభ్యాస ప్రగతి, అమలవుతున్న విద్యా కార్యక్రమాలపై డీఈవో సమీక్ష నిర్వహించారని ఎంఈవో అంజయ్య తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ న్యూస్, సెప్టెంబర్ 9
తెలంగాణ రాష్ట్ర డిగ్రీ ఄ పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారము రోజు స్థానిక గాంధీ పార్కు ఆవరణలో చౌటుప్పల డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో "మానవహారం" నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ గౌరవ అధ్యక్షులు బత్తుల శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ..... ఈ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారుగా 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, విష్ణు కుమార్ , మహేందర్ రెడ్డి, ఆంజనేయులు,దుర్గయ్య , అధ్యాపక బృందం రవి, లింగస్వామి,సైదులు, బాలరాజు , సంతోష్, హరికృష్ణ మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని

# ఓదార్చిన బీజేపీ నేత..



కాల్వ శ్రీరాంపూర్, సెప్టెంబర్ 09, (సామాజిక తెలంగాణ):
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి గోగు మొండి కుమారుడు వినోద్ (35) ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు.ఈ నెల 1న సింగరేణి విధులకు వెళ్తుండగా మార్గమధ్యలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు.వినోద్ మృతిచెందిన విషయం తెలుసుకున్న బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్ల మనోహర్‌రెడ్డి మంగళవారం రాత్రి మల్యాలలోని ఆయన నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వినోద్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.వినోద్ రామగుండం ఏరియాలో పోతన కాలనీ సింగరేణి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రవి, శ్రీనివాస్,లింగయ్యతో పాటు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత డ్రగ్స్ గంజాయికి దూరంగా ఉండాలి

**- చౌటుప్పల్ సి ఐ మన్మధ కుమార్**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, సెప్టెంబర్ 9**

డివైఎఫ్ఐ మూడవ జిల్లా మహాసభ సందర్భంగా డ్రగ్స్ గంజాయి నిర్మూలించాలని స్థానిక అరవింద జూనియర్ కళాశాలలో నిర్వహించిన సెమినార్ కు ముఖ్యఅతిథిగా సిఐ మన్మధ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..... డివైఎఫ్ఐ యువజన సంఘం యువజన పోరాటాలకే పరిమితం కాకుండా విద్యార్థుల యువజనుల అవగాహన కోసం సమాజ మార్పు కై ముందుండి పని చేస్తుందని అన్నారు. గ్రామాలలో ఎక్కడ డ్రగ్స్ గంజాయి కనిపించిన పోలీసు యంత్రాంగానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు బానిస కావద్దని అన్నారు. మొబైల్ ఫోన్లో సైబర్ క్రైమ్ కేసులు పెరుగుతా ఉన్నాయని అన్నారు. అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తుల శంకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ జిల్లా మూడో మహాసభలు ప్రధానంగా స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కాలుష్యన్ని అరికట్టాలను ప్రధాన అజెండాతో ఈ జిల్లా మహాసభలు నడవబోతా ఉన్న అని అన్నారు. యువజన సమస్యల మీద ప్రధానంగా చర్చించి పోరాటాల ప్రణాళికను రూపొందించుకొని భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తారని అన్నారు. ఈ మహాసభకు జిల్లావ్యాప్తంగా 300 మంది యువ ప్రతినిధులు హాజరవుతున్నారు అని అన్నారు. ఈ సెమినార్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దుర్గయ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు జింకల మహేష్, అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళల చేతికి కుట్టుమిషన్.. జీవితాలకు కొత్త భరోసా

**కోయ్యలగూడెంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం**

**మహిళల స్వావలంబనే లక్ష్యం.. బొల్లా శివశంకర్ సేవలకు అభినందనలు**



**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, సెప్టెంబర్ 9**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో ఆసరా ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచితంగా కుట్టుపని శిక్షణ అందించి, భవిష్యత్‌లో స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నారాయణపురం మాజీ జెడ్పీటీసీ, అఖిలభారత రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్లా శివశంకర్ మాట్లాడుతూ.. మహిళలకు కేవలం ఆర్థిక సహాయం చేయడం కాకుండా, వారికి ఉపాధి చూపించి సొంతంగా ఆదాయం సంపాదించే స్థాయికి తీసుకెళ్లడమే ఆసరా ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఒక మహిళకు ఉపాధి కల్పిస్తే ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగితే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుట్టుమిషన్ శిక్షణతో మహిళలు ఇంటి నుంచే ఉపాధి పొందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. "సహాయం ఒక్కరోజుకే.. ఉపాధి జీవితాంతం"అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వడంతో పాటు, భవిష్యత్తులో వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే తమ సేవా కార్యక్రమాల ఉద్దేశమని బొల్లా శివశంకర్ తెలిపారు. ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కొయ్యలగూడెం గ్రామంలో ప్రారంభమైన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మరింత మంది మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందించారు. మహిళలకు ఆసరాగా.. నిరుద్యోగులకు భరోసాగా.. పేదలకు అండగా బొల్లా శివశంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ సెక్రటరీ బొల్ల కవిత శివశంకర్, నాసా అంతర్జాతీయ కోఆర్డినేటర్ చిప్ప ప్రభాకర్, అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల, అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ చిలువేరు పురుషోత్తం రావు, అఖిల భారత పద్మశాలి సంఘం పొలిటికల్ విభాగం జనరల్ సెక్రెటరీ సునీత, అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ డాక్టర్ సమత, గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, చేనేత సహకార సంఘం కొయ్యలగూడెం అధ్యక్షులు జిల్లా కోటేశ్వర్, ఉపసర్పంచ్ జిల్లా పవన్ కుమార్, మరియు గ్రామ వార్డు సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**అక్షరమే ఆయుధంగా.. అన్యాయంపై గళమెత్తిన ప్రజాకవికి నీరాజనం..**

# ఇందారంలో ఘనంగా భాషా దినోత్సవం




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (సామాజిక తెలంగాణ):**

అన్యాయాన్ని చూసి గర్జించిన అక్షరం.. అణచివేతపై అగ్నిజ్వాలలా ఎగిసిన గొంతు.. ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుక ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కన్నులపండువగా సాగింది. పాఠశాల ఆవరణలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకకు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళోజీ జీవితమే ఒక కవిత, కవిత్వమే ఆయన జీవితమని అభివర్ణించారు. బతికినంత కాలం తెలంగాణ యాస, భాష ఔన్నత్యం కోసం తపించిన నిజమైన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. 'నా గొడవ' పేరుతో అన్యాయంపై దిక్కార స్వరాన్ని వినిపించిన ఆయన కలం ఎప్పటికీ తెలంగాణ గుండెల్లో నిలిచిపోతుందన్నారు. జీవమున్న మన తెలంగాణ భాష గొప్పతనాన్ని చాటిన కవుల రచనలను విద్యార్థులు తప్పక చదవాలని, కాళోజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కాళోజీ కవితా పఠనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎం. సత్తిరెడ్డి, గోపగాని రవీందర్, ఉపాధ్యాయ బృందం కె. రమేష్ బాబు, ఎం. విజయలక్ష్మి, పి. మంజుల, జి. చక్రధర్, జి. సంధ్యారాణి, అరుణశ్రీ, బి. నవీన్ కుమార్, కనకయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ ( ఐ పి ఎం) సాంకేతికతపై రైతులకు అవగాహన



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ మణుగూరు, సెప్టెంబర్ 09.**

: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం. మణుగూరు మండలం అన్నారం గ్రామం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏ టీ ఎం ఏ కార్యక్రమం ద్వారా రైతు కముజు చంద్ర మోహన్ పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ ( ఐ పి ఎం) సాంకేతికతపై ప్రదర్శన ( డి ఈ ఎం ఓ) నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పత్తి పంటలో చీడపీడల నియంత్రణకు రసాయనిక పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ, ఫెరోమోన్ ట్రాప్స్, స్టిక్కీ ట్రాప్స్, స్టెమ్ అప్లికేషన్, వేపనూనె తదితర ఐపిఎం పద్ధతులను ఉపయోగించే విధానాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శించి అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన ఐ పి ఎమ్ ఇన్‌పుట్స్‌ను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాటారావు,ఏ టీ ఎం ఏ చైర్మన్ ఆవుల సర్వేశ్వరరావు, వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణ్ రావు పాల్గొని రైతులకు పత్తిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ టీ ఎం ఏ డైరెక్టర్ కుర్రి చలపతి రావు, రైతులు బత్తుల శ్రీను, జాను తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించి పత్తి పంటలో చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించుకోవాలని సూచించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి



**చిట్యాల,సామాజిక తెలంగాణ:**

మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి అకాల మృతి చెందాగా వారి దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ.. మృతి చెందిన వ్యక్తి గ్రామంలో మంచి వ్యక్తిగా, అందరితో కలివిడిగా ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని గుర్తు చేసుకున్నారు. వారి మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి తన వంతు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి, పిట్టంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారు ప్రభాకర్ రెడ్డి,వార్డు సభ్యులు సామ మహేందర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు సింగిరెడ్డి జంగారెడ్డి, నాయకులు జంగిటి వెంకటేష్ యాదవ్,పైళ్ల మహేందర్ రెడ్డి,సింగిరెడ్డి గోపిరెడ్డి,సిద్దగోని ఉపేందర్ గౌడ్,సింగిరెడ్డి శివారెడ్డి,సింగిరెడ్డి యాదిరెడ్డి, దేవరపల్లి దీనిష్ రెడ్డి, కోమిరెళ్ల నరేందర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీమహా మృత్యుంజయ యాగం .





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, సెప్టెంబర్ 9**

సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీ మహా మృత్యుంజయ యాగం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ యాగంలో శ్రీ సోమనాథ మహర్షి శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతి నుంచి సేకరించిన సమిధలను ఉపయోగించి నిర్వహించిన ఈ యజ్ఞం అనంతరం శ్రీ సోమనాథ మహర్షి క్షేత్రంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. మహర్షికి హారతి సమర్పించారు. సోమనాథుని మహత్యాన్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ మాట్లాడుతూ, మహర్షుల వారి ఆదేశానుసారం ప్రతినెలా మాస శివరాత్రి రోజున లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భక్తితో మనస్ఫూర్తిగా అంకిత భావంతో ఈ యజ్ఞంలో పాల్గొనే భక్తుల మనోభీష్టం నెరవేరుతుందని చెప్పారు. సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్ర చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్ గుప్తా, ఉప కార్యదర్శి చిరువెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణమూర్తి, మహర్షుల వారి శిష్యులు భక్తులు పాల్గొన్నారు.

**మృత దేహానికి నివాళులర్పించిన**

# దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి



**సామాజిక తెలంగాణ దోమ మండలం సెప్టెంబర్**

దోమ గ్రామ పంచాయతీ 1వ వార్డ్ మెంబెర్ మైనొద్దీన్ మాతృమూర్తి తహెరాభీ (78) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న దోమ మండల మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ కే. రాజిరెడ్డి, మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాష, ఖమ్మర్,నాయకులతో కలిసి మృతదేహానికి నీవాళ్ళు అర్పించి వార్డ్ మెంబెర్ మైనొద్దీన్, జహంగీర్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, బోయినీ లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, గనుగ శేఖర్, శివ ప్రసాద్, పెంటయ్య యాదవ్, అఖిల్ పాషా, గొడుగు వెంకటేష్ సంజీవ్, బండి సత్తి, వార్డ్ నంబర్ శ్రవణ్ కుమార్, ముస్లిం పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య సర్పంచ్ భర్త పెత్తనం



**నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 9. (సామాజిక తెలంగాణ)**

బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామంలో వైకుంఠధామం దగ్గర ఎలాంటి ఫారెస్ట్ అధికారుల నుండి గాని విద్యుత్ అధికారుల అనుమతులు లేకుండా నరికి చెట్లను కోయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో చెట్లకు ఎన్నో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రకృతి. పచ్చదనం పరిశుభ్రత వన సంరక్షణ మన సంరక్షణ భావంతో నరికి వేయడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే చెట్ల కొమ్మలను నరికివేసి విద్యుత్ అంతరాయానికి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే చెట్లు నరికివేత వల్ల వర్షాలు సకాలంలో కురువక ఓ దిక్కు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరి అనుమతి లేకుండా చెట్లునరికేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి అందరు కూర్చొని చర్చించుకున్న తర్వాత ఈ సమస్యనుఎలా పరిష్కారం చేయాలని ఒక తీర్మానం అనేది ఉంటది కాబట్టి దాన్ని కూడా లెక్కచేయకుండా రాజు అనే నేనే మంత్రి అని వ్యవహార శైలిలో నాకు అడ్డు ఎవరు అని అహంకారంతో నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు

# రవీందర్ అనారోగ్యంతో మృతి..



**మందమర్రి,సెప్టెంబర్ 09, (సామాజిక తెలంగాణ):**
మందమర్రి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జె. రవీందర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రవీందర్ హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు.ఈ క్రమంలో ఆరోగ్యం మరింత క్షీణించి మరణించారు. తెలంగాణ ఉద్యమ కారునిగా బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకునిగా రవీందర్ కార్మికులకు ప్రజలకు సేవలందించారు. తెలంగాణ ఉద్యమం కోసం చేసిన పోరాటాలలో రవీందర్ ముందుండేవాడు అందర్నీ ప్రేమతో పలకరించే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది ముఖ్యంగా టీబీజీకేఎస్ లో ఉండి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన నాయకుడు రవీందర్.పట్టణంలోని పలు సమస్యల పరిష్కారం కోసం రవీందర్ ఎంతో కృషి చేశారు.ఆయన మరణించడం పట్ల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సన్నిహితులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఫామ్ హౌస్ శుద్ధి చేయటం

# దళితులను అవమానించటమే

**- ఆదేశాలు జారీ చేసిన కేసీఆర్ దళితులకు బహిరంగ క్షేమపణలు చెప్పాలి**



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ సెప్టెంబర్ 9**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ శాసన సభపతి గడ్డం ప్రసాద్ ని బూతులు తిట్టిన ఎమ్మెల్సీ తాత మధు ను శిక్షించాలి అని దళిత నాయకులు డప్పులతో నిరసన తెలుపుతూన్న సందర్భన్ని ఉద్దేశించి పసుపు నీళ్లతో ఆ ప్రాంతాన్ని శుద్ధిచేయడం బి ఆర్ ఎస్ నాయకుల సిగ్గుమాలిన చర్య ఇలాంటి దుర్మార్గం అయిన పనులు చేయమని ఆదేశించ్చిన మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ వెంటనే తెలంగాణ లో వున్న దళిత లకు బేషరతుగా క్షేమపన చెప్పాలి అని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బర్ల శ్వేతన్,ఎస్సి సెల్ టౌన్ అధ్యక్షులు పొడుతూరి రవి, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, మండల నాయకులు నర్సింహారావు, సురేందర్ రెడ్డి, ఉప్పయ్య,జైపాల్ రెడ్డి, నానాజీ తదితరులు పాల్గొన్నారు

### గోదావరి పుష్కరాలకు వేళాయె..

## వేలాల పుష్కర ఘాట్‌లో సన్నాహాలు షురూ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (సామాజిక తెలంగాణ):**
2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జైపూర్ మండలం వేలాల పుష్కర ఘాట్ వద్ద బుధవారం సన్నాహాలు ప్రారంభమయ్యాయి.పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా ఘాట్ ను నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేశారు. నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కిరణ్, సహాయ ఇంజనీర్ ప్రణీత్ కుమార్ ఘాట్ పరిసరాలను పరిశీలించి అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగ స్వప్న నగేష్, ఉప సర్పంచ్ సుందిల్ల రాజలింగు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.పుష్కరాలకు భక్తుల రద్దీ దృష్ట్యా ఘాట్ ను అన్ని వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## వరంగల్‌లో MRPS MSP జాతీయ సదస్సు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**




**జోగులాంబ గద్వాల జిల్లా ( సామాజిక తెలంగాణ దినపత్రిక ) సెప్టెంబర్ 09 :**
వరంగల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీయ సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో రద్దయిన జిల్లా కమిటీల బాధ్యులు , రద్దు కాబడిన మండల కమిటీ బాధ్యులు మరియు గతంలో ఉద్యమంలో నిజాయితీగా పని చేసిన సీనియర్ నాయకులు , మరియు జాతీయ రాష్ట్ర స్థాయి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు " పద్మశ్రీ" మంద కృష్ణ మాదిగ గారు పాల్గొన్నారు.ముందుగా ఉద్యమ ప్రస్థానం , సంస్థాగత నిర్మాణాలు, నాయకత్వం ఎదుగుదల, మొదలగు అంశాల మీద మంద కృష్ణ మాదిగ గారు సందేశం ఇచ్చారు. అనంతరం ఉద్యమ కార్యాచరణ మీద చర్చ జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాది మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవాబుపేట గ్రామపంచాయతీకి వైకుంఠ రథం విరాళం...

**-మానవతా దృక్పథంతో 2.25లక్షల రథాన్ని అందజేసిన**
**కాంతాల రాధా వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు**
**- దాతలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన సర్పంచ్ గుళ్ళ రజిత రాజు**



**సామాజిక తెలంగాణ( సెప్టెంబర్ 9 /చిగురుమామిడి)**
మండలంలోని నవాబుపేట గ్రామపంచాయతీకి కాంతాల రాధా వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో సమకూర్చిన వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామస్తుల సమక్షంలో అధికారికంగా అందజేశారు.సుమారు 2లక్షల 25వేల రూపాయల విలువైన ఈ రథాన్ని సొసైటీ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుళ్ల రజిత రాజుకు, పాలకవర్గ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుళ్ల రజిత రాజు మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా మరణించినప్పుడు అంత్యక్రియల నిర్వహణకు, భౌతికకాయాన్ని తరలించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి క్లిష్ట సమయంలో ఈ వైకుంఠ రథం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.తమ గ్రామంపై ప్రేమాభిమానాలతో ఇంత ఖరీదైన రథాన్ని విరాళంగా ఇచ్చిన కాంతాల రాధా వెంకటరెడ్డి వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు గ్రామపంచాయతీ తరపున, గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి దాతృత్వం సమాజంలో ఇతరులకు ఎంతో ఆదర్శదాయకమని కొనియాడారు.విరాళం అందించిన సొసైటీ సభ్యులు మాట్లాడుతూ పుట్టిన ఊరికి, గ్రామానికి తమ వంతు సేవ చేయాలనే ఈ చిన్న సహాయం అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ నవాబుపేట గ్రామ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అనంతరం గ్రామానికి ఇంతటి మహత్తర సేవ చేసిన దాతల కుటుంబాన్ని, సొసైటీ సభ్యులను సర్పంచ్ గుళ్ల రజిత రాజు,గ్రామ పెద్దలు శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్,సొసైటీ సభ్యులు కాంతాల రాజేందర్ రెడ్డి,కాంతాల రామకృష్ణారెడ్డి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కాంతాల రఘువందన్ రెడ్డి, కాంతల గౌతమ్ రెడ్డి,కాంతాల రవీందర్ రెడ్డి, కాంతాల సురేందర్ రెడ్డి, కాంతల ప్రదీప్ రెడ్డి,వార్డు సభ్యులు వేణు, పిల్లి తిరుపతి, శ్రీనివాస్, ఆగయ్య,గ్రామ పెద్దలు,యువకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సరళారెడ్డి దశదిన కర్మలకు

# హాజరైన జర్నలిస్ట్ సంఘ నేతలు



**సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో న్యూస్ సెప్టెంబర్ 9.**
.భద్రాచలం టీవీ9 రిపోర్టర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి సతీమణి శ్రీమతి కర్ర సరళారెడ్డి దశదిన కర్మలు భద్రాచలంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సామాజిక తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ పొదిల. సుబ్బారావు, పినపాక నియోజకవర్గం నవభారత్ న్యూస్ పేపర్ ఆర్‌సీ ఇన్‌చార్జ్ తేజావత్ సురేష్, పినపాక నియోజకవర్గం టీవీ 5 రిపోర్టర్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు హాజరై శ్రీమతి సరళారెడ్డి కి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కర్ర అనిల్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**టేక్మాల్ వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల**




**సామాజిక తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్9:**
మెదక్ జిల్లాటేక్మాల్ మండల పరిధిలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని టేక్మాల్ వ్యవసాయ విస్తరణ అధికారి మంజుల తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ రైతుల సౌలభ్యం కోసం ఈ నమోదు ప్రక్రియను ముమ్మరం చేసినట్లు వారు వెల్లడించారు.మండలంలోని ఐదు క్లస్టర్లకు చెందిన వ్యవసాయ విస్తరణాధికారులు తమ పరిధిలోని గ్రామాలలో స్వయంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్డుల నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని మిగిలిపోయిన రైతుల వివరాలను ఆయా గ్రామాల వాట్సాప్ గ్రూపులలో అందుబాటులో ఉంచామని, రైతులు ఎవరైనా మిగిలిపోయి ఉంటే వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వాలు కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే ఈ రిజిస్ట్రేషన్ కార్డు ఉండటం విధిగా మార్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రైతులకు అందే అన్ని రకాల సబ్సిడీలు, రాయితీలు సజావుగా అందాలంటే ఈ కార్డు ఖచ్చితంగా కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు.

# నూతన వస్త్రాధారణ మహోత్సవం



**సామాజిక తెలంగాణ ప్రతినిధి సెప్టెంబర్ 09.**
రాయికోడ్ మండలం పరిధిలోని కర్చల్ గ్రామానికి చెందిన, ముదిరాజ్ నిర్మల అంజయ్య దంపతుల కూతురు సాయి వర్షిణి కుమారుడు సాయికుమార్ బుధవారం నాడు, నూతన వస్త్రాధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను శాలువాతో సత్కరించి విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం అందించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాయికోడ్ మండలం అధ్యక్షులు. కర్చల్ దాడువై పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో, తాటిపల్లి గాజుల నవీన్ కుమార్, హస్నాబాద్ రవికుమార్, బసంతి, అంజయ్య పాల్గొన్నారు.

### మనువాద బలహీన వర్గాల పై కుట్రలు

# పన్నుతున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**- వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త గాడి ఈశ్వర్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ సెప్టెంబర్ 9**
తెలంగాణ రాష్ట్రంలో దళిత జాతిని అవమానించడం అంటే రాజ్యాంగాన్ని అవమానించడమే తెలంగాణ ప్రాంతంలో 90 శాతం బలహీన వర్గాల ఆత్మ గౌరవం పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు దెబ్బతీస్తున్నారు. దళితులు ఫామ్ హౌస్ కు దళితులు వచ్చారని శుద్ధి చేయడం, యావత్ తెలంగాణ దళిత జాతిని అవమానించడమే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎవరైనా అణిచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తగాడి ఈశ్వర్ హెచ్చరించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గౌరవనీయులు దళిత ముద్దుబిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అత్యంత హేయమైన, నీచమైన, కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ఒక వ్యక్తిపై చేసిన దాడి కాదు రాజ్యాంగంపై దాడి, ఇది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దాడి, రాజ్యాంగబద్ధమైన, అత్యున్నత పదవిలో ఉన్న స్పీకర్ పై కించపరిచేలా మాట్లాడటం సభా ప్రాంగణంలోనే ఇంత నీచానికి దిగజారడం చరిత్రలో చీకటి రోజు. భారతదేశ చరిత్రలో ఏ చట్టసభలోనూ ఇలాంటి దుర్మార్గం జరగలేదు. అధికారం పోయిందనే అక్కసుతో ఓర్వలేక ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. ఇది వారి సంస్కారానికి నిదర్శనం. ఎమ్మెల్సీ తాత మధు వెంటనే బేషరతుగా ప్రజలకు, స్పీకర్ కి క్షమాపణ చెప్పాలి. అతన్ని తక్షణమే శాసనమండలి నుండి బర్తరఫ్ చేసి అనర్హుడిగా ప్రకటించాలి. ఈ ఘటనపై తాత మధు సభకు క్షమాపణ చెప్పాలి. క్షమాపణ చెప్పకపోతే ఎమ్మెల్సీ తాత మధును తెలంగాణలో తిరగబోవనియమని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుక



**సామాజిక తెలంగాణ ప్రతినిధి రాజు సెప్టెంబర్ 09.**
రాయికోడ్ మండల పరిధిలోని, కర్చల్ గ్రామానికి చెందిన కప్పాలి బసమ్మ అంజయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం బుధవారం నాడు వేడుకలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న, రాయికోడ్ వీరభద్రేశ్వర ఆలయం చైర్మన్, ప్రభాకర్ కులకర్ణి మరియు మాజీ ఎంపీపీ మందాపూర్ బస్వరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ సుభాష్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మాజీ యువత అధ్యక్షులు. అవుసలి ప్రభాకర్, మండల యువనాయకులు సింగీతం రఫీక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి, సింగీతం మాజీ సొసైటి డైరెక్టర్ శ్రీనివాస్ పటేల్ పాల్గొని, లబ్ధిదారుల కుటుంబానికి అభినందించారు. అనంతరం నూతన గృహాల్లోకి వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా, మండల నాయకులు మాట్లాడుతూ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలో అనేక కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించామని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఒక గొప్ప కల అని, ఆ కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కర్చల్ గ్రామ మాజీ ఎంపీటీసీ గాజుల బాబు కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కర్చల్ గాజుల ఫణి రాజ్, బొగులంపల్లి ఎత్తిపోతల పథకం డైరెక్టర్ కర్చల్ ముదిరాజ్ క్రిష్ణ, గ్రామస్థులు, అహ్మద్, కప్పాలి శివయ్య, అవుసలి గోపాల్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**- పిల్లి కొమరయ్యకు శాలువా కప్పి ఘనంగా**
**సత్కరించిన సర్పంచ్ గుళ్ళ రజిత రాజు ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి**



**సామాజిక తెలంగాణ( సెప్టెంబర్ 9 /చిగురుమామిడి)**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పిల్లి కొమురయ్య సింగల్ విండో డైరెక్టర్ గా సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కంది తిరుపతిరెడ్డి అందే సురేష్ నవ పేట సర్పంచ్ గుల్ల రజిత రాజు ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ బోయిని వేణు కంది వేణు, సుద్దాల ప్రవీణ్, ఠాగూర్ దిలీప్ సింగ్, జితేందర్ సింగ్, బోయిని ప్రశాంత్, శ్రీనివాస్ మల్లేశం బుర్ర మల్లేష్ నాయకులకు పాల్గొన్నారు.